


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

27 ఫిబ్రవరి, 05 మార్చి 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంచిక : 1 | సంపుటి : 4 | పేజీలు :4


## వైవిధ్య ఆలోచనలతో

● ముగిసిన సైన్స్ వారోత్సవాలు ● ఏడు రోజుల పాటు ఆకట్టుకున్న ప్రదర్శనలు ● హాజరైన పలు పాఠశాలల విద్యార్థులు ● ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టీల్ ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ ● ఏర్పాట్లను అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి

# యువత ముందుకు సాగాలి



**ఏయూ న్యూస్, మార్చి :** వైవిధ్యమైన ఆలోచనలతో యువతరం ముందుకు సాగాలని స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్ భట్ అన్నారు. ఫిబ్రవరి 28న ఆంధ్రవిశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించిన విజ్ఞాన దినోత్సవ వేడుకలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పరిశ్రమల సమస్యలకు నవ్య పరిష్కారాలను చూపాలని కోరారు. రానున్న మూడు దశాబ్దాలలో స్టీల్ ఉత్పత్తి రంగానికి అగ్రగామిగా భారత్ నిలుస్తుందన్నారు. ఇప్పటి వరకు అమెరికా, యూరప్, చైనాలు అత్యధికంగా స్టీల్ ఉత్పత్తి, వినియోగం చేసే దేశాలుగా నిలచాయని, వీటి సరసన నేడు భారత్ నిలుస్తోందన్నారు. దేశ ఆర్థిక ప్రగతిని స్టీల్ పరిశ్రమ ప్రభావితం చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉక్కు పరిశ్రమల్లో భారతీయ నిపుణుల అవసరం పెరుగుతోందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో చెయిర్ ప్రొఫెసర్‌లు నెలకొల్పడం జరుగుతోందన్నారు.పరిశ్రమ ఎదుర్కొనే పలు సమస్యలకు పరిష్కారాలను కోరుతూ గతంలో హ్యాకథాన్ నిర్వహించామన్నారు.

ఎన్‌టిపిసి-సింహాద్రి సిజిఎం దివాకర్ కౌషిక్ మాట్లాడుతూ సైన్స్ మనచుట్టూ వ్యాపించి ఉందన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధికా, వినాశనానికా అనే సందేహం ఎల్లవేళలా కలుగుతుందన్నారు. అభివృద్ధి చోదకంగా సైన్స్ నిలవాల్సిన అవసరం

మిగతా 2 లో....






## నేటి తరానికి మార్గదర్శకులుగా నిలవాలి

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి




**ఏయూ న్యూస్, మార్చి :** ప్రస్తుత విద్యార్థులకు పూర్వ విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఏయూ ఇంగ్లీషు విభాగంలో 1970-72 లో చదివిన విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు మార్చి 5న ఇంగ్లీషు విభాగం సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వీసీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విలువైన జ్ఞానం నేటి తరానికి నిజమైన ఆస్తిగా నిలిస్తుందని, దీనిని అందించే ప్రక్రియాలో పూర్వ విద్యార్థులు భాగం కావాలని పిలుపునిచ్చారు. గోల్డాన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించినందుకు గాను వారిని అభినందించారు. రిటైర్డ్ ఐ.ఎ.ఎస్ అధికారి పి.ఎం కౌసిక్ మాట్లాడుతూ సమావేశం ఏర్పాటు చేసేందుకు కోవిడ్ మహమ్మారి అడ్డం వచ్చిందని, కోవిడ్ తగ్గిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. డైనమిక్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి వర్సిటీ అభివృద్ధికి కృషి చేయడం

మిగతా 2 లో....

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### ఏయూ దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ ఉష

**ఏయూ న్యూస్, మార్చి :** మహిళలు అన్నిరంగాలలో రాణించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.ఉష అన్నారు. మహిళా సాధికారిత, మహిళా సమస్యల పరిష్కారంపై ఆమె ప్రసంగించారు. మహిళలు విద్యావంతులైతే, దేశాభివృద్ధిలో ఎంతో క్రియాశీలకమైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలోనూ విశేషంగా రాణిస్తున్నారన్నారు. కళాశాల ప్రధానాచార్యులు

మిగతా 2 లో....




## జియో సింథటిక్స్‌పై జాతీయ వెబినార్




**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వ విద్యాలయం శివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జియో సింథటిక్స్ ఫర్ సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై జాతీయ వెబినార్ నిర్వహించారు. ఇండియన్ జియో టెక్నికల్ సొసైటీ అధ్యక్షుడు ఆచార్య ఎన్.కె. సమాధి యా సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో చేస్తున్న కృషిని అభినందించార. సుస్థిర నిర్మాణాలు జరపడంలో ఎదుంవుతున్న జియో టెక్నికల్ సవాళ్లు, ఉపయోగించాల్సిన సాంకేతికమైన అవసరాలను వివరించారు. ఐఐటీ గాంధీ నగర్ ఆచార్యులు జి.వి.రావు మాట్లాడుతూ జియో టెక్స్‌టైల్స్, జియో గ్రిడ్, జియా

మిగతా 2 లో....

## వైవిధ్య ఆలోచనలతో యువత ముందుకు సాగాలి

▶▶ మొదటి పేజీ తరువాయి

ఉందన్నారు. స్పేస్ టూరిజం దిశగా నేడు మానవుడు అడుగులు వేస్తున్నారన్నారు. ఎన్‌టిపిసి ప్రత్యామ్నాయ ఇంధన వనరుల దిశగా అడుగులు వేస్తోందన్నారు. విద్యుత్ ఉత్పత్తి కంటే విద్యుత్‌ను నిల్వ చేయడం ఎంతో క్లిష్టమైన అంశమన్నారు. విద్యుత్ ఉత్పత్తి రంగంలో ఎదురవుతున్న సవాళ్లకు తగిన పరిష్కారాలను విశ్వవిద్యాలయ ఆచార్యులు,పరిశోధకులు అందించాలని సూచించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఉత్సుకత కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు. ప్రతీపని యాంత్రికంగా చేయకుండా ఆలోచనతో చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైవిధ్యంగా పనిచేయడం, ఆవిష్కరణలు చేయడానికి అనువైన పరిస్థితులను కల్పించడం జరుగుతోందన్నారు. ప్రతీ విద్యార్థి ఒక నాయకుడిగా ఎదిగే దిశగా ప్రయత్నం జరగాలన్నారు. తమ వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడానికి కృషి జరగాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో క్రమశిక్షణకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రతిభను నిత్యం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ఏర్పడిన విధానం, దానివెనకున్న సాంకేతికతను వివరించారు. లోతైన అవగాహన, ఆలోచన కలిగి ఉండాలని యువతకు సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ సైన్స్‌ను తమ కెరియర్‌గా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు విజ్ఞాన దినోత్సవ ప్రాధాన్యత వివరించారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య మాట్లాడుతూ వారం రోజులుగా ఏయూలో జరుగుతున్న సైన్స్ వారోత్సవాల నివేదిక సమర్పించారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నోబెల్ పతకాలు సాధించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా ఏయూ పరిపాలనా భవనం వద్దనుంచి బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు భారీ సంఖ్యలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి తరానికి మార్గదర్శకులుగా నిలవాలి

▶▶ మొదటి పేజీ తరువాయి

అభినందనియమన్నారు. తనతో చదివిన సహ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మా స్నేహాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నా మన్నారు. మా ఆలోచనలు ఆనందకరమైన స్ఫూర్తితో పంచుకున్నామని, ప్రకృతి రమణీయత కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉత్సాహంగా పాల్గొన్నామని తెలిపారు. పూర్వ విద్యార్థి కె.నీరజ మాట్లాడుతూ సహ విద్యార్థులంతా కలసి ఉండడం ఆనందాన్నిచ్చిందన్నారు. డిపార్ట్‌మెంట్‌లోని టీచింగ్ ఫ్యాకల్టీ ఎంతో ఆప్యాయంగా పలకరించడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. తమ బ్యాచ్‌లో మృతి చెందిన పలువురికి నివాళులర్పించారు. ఈ సమావేశంలో బంగారు రోజులు గుర్తు చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఏయూ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్ర కర్మార్కర్, ఇంగ్లీషు విభాగం హెడ్ డాక్టర్ సాల్మన్ బెన్నీ పూర్వ విద్యార్థుల ప్రతినిధులు కె. నీరజ, వి.శ్రీరామమూర్తి, ప్రిన్సిపాల్ బి. సత్యవతి, సి.కేశవనారాయణరెడ్డి, టి.కుమా ర్ రాజు, కోశాధికారి బి.వి.ఎ.నాయుడు ఏ. విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

▶▶ మొదటి పేజీ తరువాయి

బ్రహ్మచారి మాట్లాడుతూ మన్యం ప్రాంతంలో సామాజిక పరమైన రుగ్మతలు, బాల్య వివాహాలు అరికట్టాలని, ఆదే క్రమంలో బాలికలంతా ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. తద్వారా గిరిజనాభివృద్ధికి తోడ్పాటు అందించే అవకాశం లభిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిలా సాధికారతకు సాధించాలంటే విద్యార్థినులు తప్పనిసరిగా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరిం చిన ఐక్యూసీఏసీ కో ఆర్డినేటర్ కె.సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## జియో సింథటిక్స్‌పై జాతీయ వెబనార్

▶▶ మొదటి పేజీ తరువాయి

మెంబ్రాన్స్ జియో సెల్స్, జియో నెట్స్, జియో కాంపోజిస్ట్స్, జియో ట్యూబ్స్, జియో బేగ్స్ వంటి ఉత్పత్తులు తయారీ, వినియోగం, ఉపయోగాలను వివరించారు. సదస్సులు ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వ విద్యాలయంలో జియో ఇంజినీరింగ్ విభాగం కీలకమైందన్నారు. ఎన్.ఐ.డి.ఎం ప్రతినిధి ఆచార్య చందన్ గోస్, దేశం నలుమూలల నుండి 160 మంది ప్రతినిధులు ఈ వెబ్‌నార్‌లో పాల్గొన్నారు.

## తెలుగు విభాగంలో తిరుపతి రావుకు పీహెచ్‌డీ



ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన కొక్కిరి తిరుపతిరావు పీహెచ్‌డి అవార్డు సాధించారు. విభాగం హెడ్ ఆచార్య జర్రా అప్పారావు ఇందురమణ రచనలు పరిశీలన, నా మౌఖిక పరీక్ష అనే అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి సర్టిఫికెట్ అందించి ప్రశంసించారు. విభాగం ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## విద్యార్థినులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

### నేషనల్ విమెన్ పార్లమెంట్‌కు ఏయూ విద్యార్థినులు



**ఏయూ న్యూస్ మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థినులు అన్ని రంగాలలో సమున్నతంగా రాణించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి అన్నారు . నాల్గవ జాతీయ మహిళా పార్లమెంట్ 2022 కి ఏయూకు చెందిన 7 గురు విద్యార్థిణులు , 3 గురు సిబ్బంది హాజరవుతున్నారు . ఈ నెల 4 వ తేదీన గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏపి మహిళా కమీషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోంది . ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొంటున్న విద్యార్థినులను వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు . మహిళల అభ్యున్నతికి ఉపకరించే విధానాల తయారీకి తగిన సూచనలు అందించాలని కోరారు . కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం సంచాలకురాలు డాక్టర్ పి . ఉష తదితరులు పాల్గొన్నారు .

## మారుతున్న అవసరాలతో నూతన హక్కులు



**ఏయూ న్యూస్, మార్చి :** మారుతున్న అవసరాలకు అనుగుణంగా నూతన హక్కులు ఉద్భవిస్తాయని ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి అన్నారు. మార్చి 3న సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఇక్సక్లూషన్ అండ్ ఇన్‌క్లూసీవ్ పాలసీ ఆంధ్రాయూనివర్శిటీ ఆధ్వర్యంలో జాతీయ వెబినార్ జరిగింది. ఈసందర్భంగా ఆచార్య విజయలక్ష్మి ముఖ్యఅతిథి పాల్గొని జాతీయ వెబినార్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానవ హక్కులు ఖండంలో అభివృద్ధి సాధిస్తున్నాయని, మానవులు గౌరవం హక్కులలో సమానం అనే భావన పై ఆధార పడిందిందన్నారు. మానవులందరికి హూమన్ రైట్స్ అందించే విధంగా అమలు చేయాలన్నారు. అధ్యక్షత వహించిన పూర్వప్రిన్సిపాల్ ఆచార్య డి.ఎస్. ప్రకాశరావు మాట్లాడుతూ ఐదువందలు బిసి నాటి పురాతన కాలం నాటి హక్కులు గురించి వివరించారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడాతాయి : ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి

**ఏయూ న్యూస్ మార్చి :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మార్చి 5న వ్యాయామ విద్యా విభాగం క్రీడా ప్రాంగణంలో జరిగిన ఫుట్‌బాల్ క్రీడలను ఆయనముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, ఖో ఖో, హాకీ తదితర క్రీడలు తరచూ పోటీలు నిర్వహించడం పట్ల వ్యాయామ విద్యా విభాగం



డైరెక్టర్ ఆచార్య ఎన్, విజయమోహన్ విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవిని అభినందిం చారు. ఏయూలో ఉన్న విద్యార్థులు ఏదో ఒక క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రమం తప్పకుండా తప్పనిసరిగా వ్యాయామంలో పాల్గొంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చ న్నారు. ఏయూ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ టోర్నమెం ట్‌కు ఏయూ నుండి వివిధ క్రీడా జట్లు పాల్గొన డం పట్ల ప్రశంసించారు. కార్యక్రమం లో ఏయూ లో చదువుతున్న విదేశీ విద్యార్థి అమిత్‌ను వీసీ అభినందించారు.

## అన్నామని వడిత్యకు తెలుగు విభాగంలో డాక్టరేట్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన అన్నామని వడిత్యకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి పీహెచ్‌డి సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు. ఈ విద్యార్థి తెలుగు విభాగం ప్రొఫెసర్ జి.యోహన్‌బాబు పర్యవేక్షణలో ఆదూరి వెంకట సీతారామమూర్తి నవలలపై విజయవంతంగా పరిశోధన


**ANDHRA UNIVERSITY**
**SCHOOL OF DISTANCE EDUCATION**
(Recognised by the Distance Education Bureau, UGC New Delhi)

**ADMISSION NOTIFICATION**

The School of Distance Education invites applications from the Candidates for Admission into the following Courses for January-February 2022 Academic Session.

| Courses | Eligibility |
|---|---|
| 1. B.A., & B.Com (3 Years) Both English and Telugu Medium . | Intermediate or Equivalent |
| 2. Computer Certificate Courses (6 Months)<br>a) Office Automation & Accounting<br>b) Office Automation & Multimedia Technologies<br>c) Office Automation & Internet Technologies | |
| 3. Online Programmes :<br>1. B.Com. (Accountancy) - English Medium<br>2. M.A. Sociology - English Medium | Intermediate or Equivalent<br>Any Degree |

Admission fee including application cost can be paid through online only from the website : www.andhrauniversity.edu.in and should reach the filled in admission application form along with online payment receipt to the Director, School of Distance Eduction, Andhra University, Visakhapatnam.

**www.andhrauniversity.edu.in**

Available of Applications in the website.................... 01-03-2022
Last Date for Receipt of filled-in Applications in SDE (without fine)......... 28-03-2022
With a late fee of Rs. 200/- upto.................... 31-03-2022

Ph : 0891-2844162, 2844142, 2754966
Visakhapatnam
Date :28-02-2022
DIRECTOR

## వర్క్ షాప్‌లతో మెరుగైన నైపుణ్యాలు : రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్




**ఏయూ న్యూస్, మార్చి :** మెరుగైన నైపుణ్యాలు సాధించడదానికి వర్క్. ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఏయూ మైక్రోబయాలజీ విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్షాప్ బయోఇన్ఫర్మేటిక్స్ ఉపకరణాలు – సాధన ' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ప్రత్యక్ష జ్ఞానంతో మెరుగైన అవగాహన ఏర్పడుతుందన్నారు. నిపుణులైన ఆచార్యుల పర్యవేక్షణలో అధునాతన సాంకేతికతను వినియోగించే నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. బయోఇన్ఫర్మేటిక్స్ రంగంలో నైపుణ్యాలు సాధించే దిశగా వర్క్షాప్ ఉపయుక్తంగా నిలచిందని ఆశాభావం వ్యక్తంచేశారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు. సదస్సు సంచాలకులు ఆచార్య జి.సుధాకర్, విభాగాధిపతి ఆచార్య వి. లక్ష్మి , డాక్టర్ పి.లక్ష్మి , డాక్టర్ వి.లక్ష్మీ కల్పన, ఆచార్య జి.పదయ్య, డాక్టర్ పి.అప్పారావు, డాక్టర్ ఉదయ్ శంకర్ బోధన సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## 28, 29 తేదీల్లో ఏయూ ఆంగ్ల విభాగంలో సదస్సు

### కరపత్రిక ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి




**ఏయూ న్యూస్, మార్చి :** ఈ ఏడాది మార్చి 28, 29 తేదీల్లో ఆంధ్రా యూనివర్శిటీలో ఆంగ్లంలో విపత్తు మరియు విపత్తు అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఈరోజు బ్రోచర్‌ను విడుదల చేశారు. కాన్ఫరెన్స్ యుద్ధం వంటి అంశాలపై దృష్టి పెడుతుందియుద్ధం మరియు యుద్ధం నాశనం చేయబడిన దేశాలు, కోవిడ్ –19 మరియు దాని ప్రభావం, లింగ సంబంధాలలో వైరుధ్యం, పట్టణీకరణ మరియు ఆధునికీకరణ. ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ అండ్ కాన్ఫరెన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి రాజేంద్ర కర్మాకర్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పేరెన్నికగన్న విద్యా నిపుణులు సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. సారాంశాలను సమర్పించడానికి చివరి తేదీ మార్చి 20. రెక్టార్ ప్రొఫెసర్ కె సమత, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి రాజేంద్ర కర్మాకర్, డాక్టర్ చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




ఏయూ వ్యాయామ విభాగం క్రీడా ప్రాంగణలో జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బాల్ కిక్ చేసి మరో మ్యాచ్‌ను ప్రారంభించిన ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్, డాక్టర్ ఎ.పల్లవి.

-ఏయూ న్యూస్

## న్యాయ విద్యార్థులకు హాస్టల్ మెస్ సేవలు ప్రారంభం

### భోజన నాణ్యతను పరిశీలించిన రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం న్యాయ విద్యార్థుల హాస్టల్ మెస్‌లు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ స్వయంగా మెస్‌లో భోజన సదుపాయాలు, నాణ్యత పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం రుచిచూసారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి, చీఫ్ వార్డెన్ డాక్టర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## జననేత జనరంజన పాలనకు వెయ్యి రోజులు



**ఏయూ న్యూస్, మార్చి:** ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి . క్రిష్ణమోహన్ జననేత జనరంజన పాలనకు. వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఆంధ్రాయూనివర్శిటి లో ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ ఏయూ సిడిసిఎ డీన్ ఆచార్య సత్యనారాయణ హాజరై కేక్ కటింగ్ చేసి విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు బి. కాంతారావు, చుక్కక్రాంతి కిరణ్, కర్నటిసాయి కృష్ణ, సంజయ్, రామ్ చైతన్య, నవీన్ దాస్, శివ విజయ్, చందు, చార్లెస్ మాధవ్ రెడ్డి , బాలాజీ, రామ్కుమార్, తనోజ్ వివేక్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో

## మెరుగైన సేవలు అందించాలి

### ఉద్యోగులకు మెగా మెడికల్ క్యాంప్ ప్రారంభంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని, విద్యార్థులకు సత్వర మెరుగైన సేవలు అందించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ వైద్య శాలలో ఉద్యోగులకోసం మెడికవర్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో లేని విధంగా విశ్వవిద్యాలయ ఉద్యోగులకు హెల్త్‌కార్డులను అందించిందన్నారు. నగదు రహిత వైద్యం పొందే సౌలభ్యం వర్సిటీ ఉద్యోగులకు ఏర్పడిందన్నారు. అనంతరం మెడికల్ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షలు, వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న వైద్యులను అభినందించి, తస్కరించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, పాలక మండలి సభ్యురాలు ఆచార్య టి. శోభశ్రీ, డాక్టర్ క్రిష్ణమంజరి పవార్, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంద్ర ప్రసాద్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె. విశ్వేశ్వర రావు, డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సానుకూల దృక్పథం ప్రగతికి సోపానం

### బిటిటిపి 2022 సదస్సు ప్రారంభించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** సానుకూల దృక్పథం కలిగి ఉండటం ప్రగతికి సోపానంగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఏయూ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బయోఇన్ఫర్మేటిక్స్ టూల్స్–థియరీ అండ్ ప్రాక్టీస్' రెండు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరంతరం జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. మార్కులు ప్రామాణికం కాదని, నైపుణ్యాలు కీలకంగా మారుతాయ న్నారు. విజయం సంక్లిష్టమైన విషయం కాదన్నారు. నూతన అంశాలను అభ్యశించడం వలన మనలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. సృజనా త్మక ఆలోచనలు, ఆవిష్కరణలు చేసే దిశగా యువతరం ప్రయత్నించాలన్నారు. నేటి తరానికి విభిన్న వసతులు, వనరులు అందుబాటులో ఉంటున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ విశిష్ట నైపుణ్యాలను







సొంతం చేసుకోవాలన్నారు. తమ పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని, వాటిని ఎన్నడూ మరువరాదన్నారు. సకారాత్మక ఆలోచనల విధానాన్ని కలిగి ఉండాలని సూచించారు. అవకాశాలను సృష్టించే విభాగాలుగా మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, జెనిటిక్స్, ఫుడ్ న్యూట్రిషన్ కోర్సులు నిలుస్తున్నాయన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాస రావు మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పను అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆలోచనను ఉత్పత్తిగా మార్పు చేయడానికి కృషి జరగాలన్నారు. ప్రయోగశాలల్లో అధిక సమయం పనిచేస్తూ ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందాలని సూచించారు. విభాగాధిపతి ఆచార్య వి. లక్ష్మి మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో 4 విశిష్ట ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నామని, 50 మంది ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. నూతన జ్ఞానాన్ని పొందడానికి సదుస్సు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సదస్సు సంచాలకులు ఆచార్య జి. సుధాకర్, డాక్టర్ పి. అప్పారావు, ఆచార్య లక్ష్మీ కల్పన, ఆచార్య పద్దయ్య, ఆచార్య సంధ్యాదీపిక, ఆచార్య రత్నకుమార్ పలువురు విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# ఆలిండియా యూనివర్సిటీ స్థాయి రెజ్లింగ్ జట్లు ఎంపిక




ఏయూ న్యూస్, ఫిబ్రవరి/మార్చి : ఆలిండియా యూనివర్సిటీ స్థాయి రెజ్లింగ్ పోటీలకు సంబంధించి ఆంధ్ర విద్యాలయం నుండి పురుషుల, మహిళల రెజిలింగ్ జట్టు ఎంపిక జరిగింది. ఈ మేరకు పురుషుల, మహిళల విభాగంలో రెజిలింగ్ ( కుస్తీ ) ఫ్రీ స్టైల్ పురుషుల విభాగానికి క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్ . విజయమోహన్ తెలిపారు. చౌదరి బన్సీలాల్ యూనివర్శిటీ, భవాణి లో పురుషుల విభాగంలో మార్చి 7 నుంచి 10 వరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు. మహిళల విభాగంలో మార్చి 14 నుంచి 16 వరకూ ఈ పోటీలు జరగనున్నాయన్నారు. మహిళల విభాగంలో జి. కవిత 50 కిలోల భాగం, కె మహాలక్ష్మి 55 కిలోలు, హేమలత 59 కిలోలు, ఎన్. సౌమ్య 62 కిలోల విభాగం, పి. వెంకటపద్మ, 68 కొలోల విభాగంలో ఎంపికయ్యారన్నారు. పురుషుల విభాగంలో బిబి బాబు, 57 కిలోలు, జి రామ్ చరన్ తేజ్ 61 కిలోల విభాగం, కె. ఆర్ రెడ్డి 65 కిలోలు, ఆర్ శివాజి 65 కిలోలు, కె. సాయి 70 కిలోలు, పి రాము 74 కిలోలు, టి గణేష్ 86 కిలోలు మణి కంట 97 కిలోల భాగంలో ఎంపికయినట్లు ఆంధ్రవిశ్వవిద్యాలయం తరుపున ఆల్ ఇండియా యూనివర్శిటి రెజిలింగ్ క్రీడలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి క్రీడాకారులను అభినందించారు. సమతా కళాశాల పిడి వెంకటేశ్వరు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆంధ్రవిశ్వవిద్యాలయం కుస్తీ జట్టుకు ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ పోటీల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో కొన్ని సంవత్సరాలుగా ప్రాక్టీసు చేస్తున్నాను. ఇన్నాళ్లకు నాకల నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నన్ను ఎంపిక చేసి, ఏయూ అధికారులకు అభినందనలు

–జి.రామ్ చరణ్‌తేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజి.



ఆంధ్రవిశ్వవిద్యాలయం కుస్తీ పోటీలు జట్టుకు ఎంపికయ్యాను. ఇక్కడ ప్రతిభ సాధించడం వలన ఆలిండియా యూనివర్సిటీ స్థాయి కుస్తీ పోటీలకు అర్హత సాధించాను. యూనివర్సిటీ అధికారులు మాకు ఉచితంగా ప్రయాణం, వసతి, భోజన సదుపాయం కల్పించిక్రీడల్లో పాల్గొనేందుకు చౌదరి బన్సీలాల్ యూనివర్సిటీకి పంపిస్తున్నారు. వారికి నా ధన్యవాదములు.

–జి.కవిత, సమతా కాలేజి.

# ఏయూ ఫుట్‌బాల్ కప్ ఆవిష్కరణ



ఏయూ న్యూస్, ఫిబ్రవరి/మార్చి : డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఎంపిఇడి విద్యార్థులు నిర్వహించే ఏయూ ఫుట్‌బాల్ కప్ ను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు. గురువారం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కార్యాలయంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆచార్య ఎన్. విజయమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, ఎయూ ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ షారోన్ రాజు, ఏయూ ఎంపిఇడి విద్యార్థులు పాల్గొన్నారు.

### రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన రామ్‌కుమార్‌కు

## వీసీ పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి భినందనలు



ఏయూ న్యూస్, ఫిబ్రవరి/మార్చి : ఆంధ్రవిశ్వ విద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ఈసీ విభాగంలో చదువుతున్న రామ్‌కుమార్‌రెడ్డి రెజ్లింగ్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్‌రెడ్డి రెజ్లింగ్ క్రీడాకారుడు రామ్‌కుమార్ రెడ్డిని అభినందించారు. ఏయూ క్యాంపస్‌లో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారితో పోటీపడి విజయం సాధించారు. చౌదరి బన్సీలాల్ యూనివర్శిటలో జరిగే పోటీల్లో ఏయూ జట్టు తరపున పాల్గొననున్నారు. ఈ సందర్భంగాఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, పరిశోధకులు బి కాంతారావు అభినందించారు.

# ఏయూ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక



ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్ర విశ్వవిద్యాలయం పురుషుల వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ జట్టు ఎంపిక జరిగింద. ఈ నెల 8 నుంచి 12 వరకూ చండీఘర్ యూనివర్శిటీలో ఆల్ ఇండియా యూనివర్శిటి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతాయని ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. బెస్ట్ ఫిజిక్ ఆల్ ఇండియా స్థాయిలో ఈనెల 8 నుంచి 10 వరకు జరుగుతాయన్నారు. ఈ జట్టు శనివారం ఉదయం చండీఘర్ ప్రయాణం అవుతుందన్నారు. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. ఈ పల్లవి క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫిజిక్ కోచ్ శ్రీనివాసరావు, డాక్టర్ ఎల్బి కళాశాల వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు క్రీడాకారులు పాల్గొన్నారు.

### థియేటర్ ఆర్ట్స్ విభాగాధిపతిగా

# ఆచార్య సత్యనారాయణ



ఏయూ న్యూస్, మార్చి : ఆంధ్రవిశ్వ విద్యాలయం థియేటర్‌ఆర్ట్స్ విభాగాధిపతిగా ఏయూ హిందీ విభాగంసీనియర్ఆచార్యులు ఎన్.సత్యనారాయణ నియమితులయ్యారు. శుక్రవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. ప్రస్తుతం ఆచార్య సత్యనారాయణ హిందీ విభాగాధిపతిగా, సీడీసీ డీన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆచార్య సత్యనారాయణ ఏయూ సెక్యూరిటీ డీన్‌గా సైతం బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సత్యనారాయణను పలువురు ఆచార్యులు అభినందించారు.

# ఏయూ క్రాస్ కంట్రీ జట్టు ఎంపిక



ఆంధ్ర విశ్వవిద్యాలయం క్రాస్ కంట్రీ పురుషులు మహిళల జట్టు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏయూ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు మంచి వ్యాయామం కలిగి ఉండాలని సూచించారు. అలాగే ఫిట్‌నెస్ ప్రధానంగా ఉండాలని పేర్కొన్నారు. ఎవరైతే ప్రతి రోజు వ్యాయామం చేస్తారో వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. క్యాంపస్‌లో విద్యార్థులు అందరూ ఎదో ఒక క్రీడాలో పాల్గొనాలని సూచించారు. ఏయూ డైరెక్టర్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ మాట్లాడుతూ మార్చి 9, 10 తేదీల్లో బెంగళూరు యూనివర్సిటీలో క్రాస్ కంట్రీ పోటీలు జరుగుతాయన్నారు. పురుషులు మహిళల విభాగంలో పదిమంది క్రీడాకారులను ఎంపికయ్యారని, వీరంతా ఆలిండియా యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్టు కోచ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆలిండియా క్రాస్ కంట్రీ 10 కిలోమీటర్ల విభాగంలో ఎంపికయ్యాను. ఆంధ్రాయూనివర్సిటీ నుండి ఆలిండియా యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికైనందుకు ఆనందంగా ఉంది. ఏయూ అధికారులు ఉచితంగా వసతి, భోజన సదుపాయంతో పాటు ప్రయాణ ఖర్చులతో మమ్మల్ని బెంగళూరు యూనివర్సిటీకి పంపించడంపై అభినందనలు. పతకం తెచ్చే విధంగా కృషి చేసి, గౌన్నా కాలేజికి, ఏయూకు పేరు తీసుకు వస్తాను.

–వి.రామలక్ష్మి, గౌన్నా వ్యాయామ కళాశాల.



ఆంధ్రవిశ్వవిద్యాలయం నుండి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికయ్యాను. 12 కిలోమీటర్ల విభాగం పోటీల్లో నేను పాల్గొంటున్నాను. ఏయూ అధికారులు మాకు అందించిన సహకారం, ప్రోత్సాహం మరువలేనిది. ఈ నెల 9,10 తేదీల్లో బెంగళూరు యూనివర్సిటీలో జరిగే ఈ పోటీల్లో నా ప్రతిభ కనబరచి యూనివర్సిటీకి పతకం తీసుకు వస్తాను. నన్ను ప్రోత్సహించిన యూనివర్సిటీ అధికారులకు అభినందనలు

–కె.గోపి, ఎం.పి.ఇడి, ఆంధ్రాయూనివర్సిటీ

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422